జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం | 24 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 9

## అంగన్ వాడీ కేంద్రాలకు చిన్నారులను పంపించాలి

మంచి అలవాట్లతోనే ఉజ్వల భవిష్యత్తు

చిన్నారుల ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్ పమేలా సత్పతి



3లో...

"ధరణి" తరహాలోనే ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ లో కూడా భారీ "లొసుగులు"

ఊరూరా వెల్లువెత్తుతున్న విమర్శలు

ఇక్కడ దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు మరో మండలంలో ప్రత్యక్షం

ఏం చేయాలో తెలియక లబోదిబోమంటున్న దరఖాస్తుదారులు

చేసిన తప్పులను కప్పిపుచ్చుకుంటున్న అధికారులు

ప్రజావాణిలో బాధితుల ఫిర్యాదు



## ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల
# పేర్లు గల్లంతు

2లో..

సరిగ్గా ఏడాది క్రితం ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను సేకరిస్తున్న కార్యక్రమం ఒకవైపు ముమ్మరంగా కొనసాగుతుండగా మరోవైపు వందలాది మంది తమ పేర్లు జాబితాలో కనపడక పోవడంతో అవి గల్లంతయినట్టు తెలుసుకొని లబోదిబోమంటున్న ఆశవాహుల సంఖ్య అన్ని గ్రామాలలో కనిపిస్తోంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 2024 జనవరి నెలలో ప్రభుత్వం తలపెట్టిన ప్రజా పాలనలో అనేక స్కీములతో పాటు ఇందిరమ్మ ఇళ్ల కోసం కూడా రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలు లక్షల సంఖ్యలో దరఖాస్తు చేసుకున్న విషయం విధితమే.

◆ కరీంనగర్ బ్యూరో, ప్రజాజ్యోతి



## నిరుద్యోగులకు ఎల్లవేళలా
# అండగా ఉంటా..

గ్రంధాలాయాల బలోపేతానికి కృషి

అల్ఫోర్స్ నీడలో 5 వేల మందికి జీవనోపాధి

ఆదిలాబాద్ జిల్లాలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 23, (ప్రజాజ్యోతి)

నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకే పట్టభద్రుల ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్నట్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.సోమవారం ఆదిలాబాద్ జిల్లాలోని ఇచ్చోడా,నేరేడుగొండ మండల కేంద్రంలో ఆయన పర్యటించి పలువురి పట్టబద్ధులను కలిసి రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ ఆదిలాబాద్ జిల్లాతో తనకు విడదీయరాని అనుబంధం అని వెల్లడించారు.పట్టభద్రులే

మిగతా 2లో...

## ధర్మపురి పట్టణంలో పర్యటించిన ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

కూరగాయలు అమ్మే వారికి ఇబ్బందులు కలగకుండా వేజ్ -నాన్ వేజ్ మార్కెట్లో ఉన్న గద్దెలను కూడా కూల్చేయాలనీ ఆదేశాలు

గోదావరి నదిలో డ్రైనేజీ నీరు కలవకుండా యస్ టి పి నిర్మాణానికి పరిపాలన అనుమతుల కొరకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది



2లో...

## ప్రజావాణి సమస్యలకు
# సత్వర పరిష్కార మార్గం చూపాలి

ప్రజావాణి ఫిర్యాదులు : 36

జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్



జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 23, ప్రజాజ్యోతి:

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు,కలెక్టర్ (లోకల్ బాడి) గౌతమ్ రెడ్డి,కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా.కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల

మిగతా 3లో...

# నిరుద్యోగులకు ఎల్లవేళలా అండగా ఉంటా...




(మొదటి పేజీ తరువాయి...)

నా బలం..బలగమని వారి అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. పార్టీలకతీతంగా పట్టభద్రులు తమ మొదటి ప్రధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. సమస్యల పరిష్కారానికై శాసన మండలిలో పట్ట భద్రుల గొంతుక గళం వినిపిస్తానన్నారు.ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత స్వపక్షం.ప్రతిపక్షం అనే తేడా లేకుండా నిరంతరం నిరుద్యోగులు, పట్టభద్రులసమస్యలపట్ల పోరాటం చేస్తానని తెలిపారు. భారతదేశాన్ని యువ భారతదేశం అంటారని, అలాంటి యువతకు ప్రభుత్వం ద్వారా ఉపాధి రూపకల్పన కృషిచేస్తానన్నారు. ప్రభుత్వంతో పోరాడి ప్రతి పట్టభద్రుడికి మూడు సంవత్సరాలు నిరుద్యోగ భృతి, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రంథాలయాలను పునరుద్ధరించి ఈ గ్రంథాల యాలుగా రూపకల్ప చేస్తానని. కరీంనగర్లోలో అల్ఫోర్స్ విద్యాసంస్థ ఆధ్వర్యంలో ఉచిత టెట్ కోచింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.రాబోయే రోజుల్లో అన్ని జిల్లాల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థల తరఫున ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం స్కాలర్షిప్ తక్షణమే విడుదల చేసి విద్యా సంస్థల యాజమాన్యాలను ఆదుకోవాలని కోరారు. తను ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొద్ది రోజులుగా సుమారు 42 నియోజ కవర్గాల్లో పర్యటిస్తున్నానని ఎక్కడికి వెళ్లినా మంచి స్పందన ఉందన్నారు. తను గెలిచిన తర్వాత ఏ పార్టీ ఉన్నా ఏ ప్రభుత్వం ఉన్నా సమస్యల పరిష్కారానికి నిరంతరం చిత్తశుద్ధితో పనిచెస్తానని, పట్టభద్రులు యువత మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో ఎమ్మెల్సీగా గెలిపించాలని నరేందర్ రెడ్డి కోరారు. ఒక విద్యావేత్త రాజకీయ నాయకుడు గా వస్తే రాజకీయ వ్యవస్థలో చాలా మార్పులు వస్తాయని పేర్కొన్నారు.ఆదిలాబాద్ గ్రంథాలయం లో తాగు నీటికి ఇబ్బందులు అవుతుంది అని తన దృష్టికి రావడంతో వెంటనే స్పందించి 35వేల తో సింటెక్ వాటర్ ట్యాంక్ను ఏర్పాటు చేసి దగ్గరుండి ప్లంబర్ తో పైప్ లైన్ కనెక్షన్ లు ఇప్పించడం జరిగిందని,మరో స్టడీ సెంటర్లో 300చెర్ పాడ్ లు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత కోసం 700 విలువగల 400 పుస్తకాలు ఉచితంగా అందజేయడం జరుగుతుందని అన్నారు.కరీంనగర్ టీఎన్జీవో ఫంక్షన్హాల్ లో తన సొంత నిధులతో ఉచిత టెట్ కోచింగ్ అందజేస్తున్నాని 450 మంది కొంచింగ్ తీసుకుంటున్నారని అన్నారు.. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ప్రభుత్వం నుండి రావాల్సిన ఇంక్రిమెంట్లు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని పట్టభద్రులు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల " పేర్లు గల్లంతు "

*కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 23, (ప్రజాజ్యోతి)*

ప్రభుత్వం ఎప్పుడు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తుందో అని గత కొన్ని నెలలుగా దరఖాస్తుదారులు వేయికళ్లతో ఎదురుచూస్తున్న తరుణంలో ఎట్టకేలకు ఈ డిసెంబర్ లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు సంబంధించిన ప్రక్రియకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఏ గ్రామంలో చూసినా ఈ స్కీంకు సంబంధించిన చర్చ తాజా అంశంగా తయారయింది. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను కొన్ని నెలల పాటు సంబంధిత మండల కార్యాలయాలలో కంప్యూటరీకరణ చేయడం జరిగింది. ఇక్కడే అసలు సమస్య తలెత్తిన విషయం తాజాగా జరుగుతున్న ఇంటింటి సర్వే సందర్భంగా బహిర్గతం అవుతుండడంతో దరఖాస్తుదారుల పరిస్థితి అయోమయంగా తయారైనట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దరఖాస్తుదారుల పేర్లను, వారి కుటుంబ వివరాలను ఇంటి నెంబర్ తో సహా నివాస ప్రాంతాన్ని కంప్యూటరీకరించే క్రమంలో పెద్ద ఎత్తున తప్పులు దొర్లినట్లు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నాయి.సర్వే సందర్భంగా తమ ఇంటికి అధికారులు ఎప్పుడు వస్తారో అని నిరుపేధలు ఎదురుచూస్తున్న క్రమంలో జాబితాలో మీ పేరు లేదని సంబంధిత సర్వే బృందం తాపీగా ఈ చేదు కబురును స్పష్టం చేస్తుండడంతో ఆశావాహులు ఒక్కసారిగా షాక్ కు గురవుతున్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి గతంలో ఎన్నడూ లేని విధంగా కఠినమైన నిబంధనలు విధించడం... ఇందుకోసం రాష్ట్రస్థాయిలో ప్రత్యేకంగా ఒక " యాప్ "ను రూపొందించిన కారణంగా తప్పులను సరిచేసే అధికారం తమ చేతులలో లేదని సర్వే అధికారులతో పాటు... ఎంపీడీవోలు,ఎమ్మార్వోలు, చివరకు ఆర్డీవోలు సైతం చేతులెత్తేస్తుండడంతో నిరుపేద దరఖాస్తుదారులకు ఇక ఏం చేయాలో తెలియక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, పైరవి కారుల చుట్టూ తిరుగుతున్నారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి అనేకమంది బాధితులు ఇదే విషయమై లిఖితపూర్వకంగా మొరపెట్టుకున్నట్లు సమాచారం. కాగా హుజురాబాద్ పట్టణానికి చెందిన తిరునగిరి రమ్య ఇందిరమ్మ ఇళ్ల విషయంలో జరిగిన పేర్ల గల్లంతుపై సోమవారం కరీంనగర్ కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణి సందర్భంగా అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. తాను హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ కాలనీకి చెందిన దానినని హుజురాబాద్ 23వ వార్డులో తాను ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోగా తన పేరు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో వచ్చిందని తెలుసుకొని షాక్ కు గురయ్యానని తన పేరును జమ్మికుంట నుండి హుజరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోకి బదిలీ చేయాలని కోరగా ఆ అధికారం తమకు లేదని సంబంధిత అధికారులు పేర్కొనడంతో ఈరోజు ప్రజావాణిలో న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు పెట్టానని తిరునగరి రమ్య విలేకరులకు తెలిపారు. హుజూరాబాద్ దరఖాస్తులను కంప్యూటరీకరించే క్రమంలో అనేక తప్పులు దొర్లడంతో ఒక ప్రాంతం వారి పేర్లు మరో మండలంలో ప్రత్యక్షమవడం... ఆ మండలం వారి పేర్లు మరో మండల అధికారుల జాబితాలో ఉండటం వంటి పొరపాట్లను గ్రహించిన అధికారులు ఇప్పటికిప్పుడు తాము ఏమి చేయలేమని చేతులెత్తేస్తున్నట్లు దరఖాస్తుదారులు ఆరోపిస్తున్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో సర్వే చేస్తున్న సుమలత అనే సర్వేయర్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని ఒక ఏరియాలో కొంత మంది దరఖాస్తుదారుల వివరాలను సేకరించే బాధ్యతను తనకు అప్పగించగా కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన బొబ్బటి అనిత, పెద్దపల్లి రమ అనే ఇద్దరి మహిళల పేర్లు తన జాబితాలో ప్రత్యక్షమయ్యాయని... వాస్తవంగా వీరు ఇరువురు కూడా కరీంనగర్ కు చెందిన వారని.వీరిద్దరు కరీంనగర్ లోనే దరఖాస్తు చేసుకున్నప్పటికీ జమ్మికుంట మున్సిపాలిటీకి ఈ పేర్లు ఎలా బదిలీ అయ్యాయో తనకు తెలియదని... అదేవిధంగా హుజూరాబాద్ పట్టణానికి చెందిన తిరునగిరి రమ్య, పడాల జ్యోతి అనే ఇద్దరు గృహిణులు హుజురాబాద్ విద్యానగర్ కాలనీలో దరఖాస్తు చేసుకోగా అక్కడి మున్సిపాలిటీ పరిధిలో గల ఏ జాబితాలో కూడా వీరు పేర్లు లేవని.జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోకి వీరు పేర్లు ఎలా బధిలి అయ్యాయో తనకు అర్థం కావడం లేదని సర్వే అధికారిని సుమలత విలేకరులకు తెలిపారు. అలాగే హుజురాబాద్ మండలం పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పద్మ అనే నిరుపేద మహిళ ఇందిరమ్మ ఇళ్ల కోసం హుజరాబాద్ మండలంలో దరఖాస్తు చేసుకోగా ఆమె పేరు కరీంనగర్ జిల్లా కేంద్ర అధికారుల జాబితాలో ప్రత్యక్షమైందని హుజురాబాద్ విద్యానగర్ కాలనీలో సర్వే నిర్వహిస్తున్న శ్రావణ్ అనే ఉద్యోగి తెలిపారు. ఈ నిరుపేద మహిళకు భర్త లేడని. ఉండడానికి ఇల్లు కూడా లేదని గ్రామస్థులు పేర్కొన్నారు. అదే విదంగా హుజురాబాద్ పట్టణంలో ఒక వార్డులో దరఖాస్తు చేసుకుంటే మరో వార్డు జాబితాలో తమ పేర్లు ప్రత్యక్షమైనట్లు అనేక మంది ఆరోపిస్తుండగా ఇలా జరిగిన విషయం నిజమేనని సర్వేయర్ శ్రవణ్ తెలిపారు. ప్రభుత్వం డిసెంబర్ 31వ తేదీలోగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సంబంధించిన సర్వే పూర్తి చేయాలని మౌఖిక ఆదేశాలు జారీ చేసిన విషయం విధితమే. ఇందుకు సంబంధించిన గడువు వారం కూడా లేకపోవడంతో తమ పేర్లు వేరే మండలంలో ప్రత్యక్షమైన విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకుపోయి సరి చేయవలసిందిగా కోరుతున్నప్పటికీ ఆ అధికారం తమకు లేదని... ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రత్యేక యాప్ రూపొందించిన ప్రభుత్వమే అంతిమంగా ఒక నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఇదంతా ఎప్పుడు జరగాలి. గడువేమో వారం కూడా లేదని.అధికారులు తప్పులు చేసి నిరుపేదలను బలి చేయడం ఎంతవరకు సమంజసమని గ్రామీణ నిరుపేదలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ విషయాలను రాద్ధాంతం చేయవద్దని రెండవ జాబితాలో మీ పేర్లు వస్తాయని అధికారులు తమ తప్పులను సరిదిద్దుకునే ప్రయత్నంలో భాగంగా దరఖాస్తుదారులను చల్లబరిచే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి అనే చట్టం వల్ల రాష్ట్రవ్యాప్తంగా చిన్న,సన్న,మధ్యతరగతి రైతు కుటుంబాలు తీవ్రస్థాయిలో నష్టపోయాయని పదేపదే ఎన్నికల సమయంలో ఆరోపించిన కాంగ్రెస్ పార్టీ ముందుగా ప్రకటించిన విధంగానే భూభారతి అనే కొత్త చట్టాన్ని మొన్నటికి మొన్న తీసుకొచ్చిన విషయం విధితమే. ధరణి తరహా లోనే ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా పెద్ద ఎత్తున దరఖాస్తుదారులకు రాష్ట్రవ్యాప్తంగా అన్యాయం జరిగినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం సర్వే గడువును పొడిగించి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని ఎక్కడైతే నిరుపేధలు దరఖాస్తు చేసుకున్నారో వారి పేర్లు వేరే మండలాల్లో ప్రత్యక్షమైనట్లయితే అలాంటి వారి బాధితుల పేర్లను తిరిగి వారి వారి సొంత మండలాల్లో చేర్చే విధంగా ప్రభుత్వం "యాప్" లో సవరణలు తీసుకురావాలని బాధితులు కోరుతున్నారు. ఈ సమస్య జటిలం కాకముందే ప్రభుత్వం స్పందించాలని లేకపోయినట్లయితే ప్రతిపక్షాలకు ఇది ఒక ఆయుధంగా తయారవుతుందని,అలాగే బాధితులు ధర్నాలు, రాస్తారోకోలు చేసే పరిస్థితి ఉత్పన్నమవుతుందని సిఐటియు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ముకుంద రెడ్డి హెచ్చరించారు.ఆసక్తికరమైన విషయం ఎమిటంటే ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన దరఖాస్తుదారుల పేర్లు వేరే మండలాల జాబితాలలో ప్రత్యక్షమైన విషయం తెలుసుకున్న గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన అధికారులు ఇలా ఎందుకు జరిగిందో తమకు అర్థం కావడం లేదని ఈ తప్పులను ఎలా సరిదిద్దాలో అనే విషయం కూడా తమకు తెలియడం లేదని రాష్ట్రస్థాయి అధికారులను సంప్రదించిన మీదటే తగిన సమాధానం చెబుతామని సోమవారం కరీంనగర్ కలక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా హౌసింగ్ అధికారులు బాధితులతో పేర్కొనడం ఆశ్చర్యపరుస్తోంది.

# ధర్మపురి పట్టణంలో పర్యటించిన ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

*ధర్మపురి , డిసెంబర్ 23, ప్రజాజ్యోతి:*







జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో సోమవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండల నాయకులు, అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా మొదట ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని,రామ లింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అయోధ్య నుండి పాద యాత్రగా తీసుకువచ్చిన శ్రీరామ చంద్రుడి పాదుకలను దర్శించుకున్నారు.అనంతరం గోదావరి పరివాహక ప్రాంతాన్ని, వేజ్,నాన్ వేజ్ మార్కెట్ సముదాయాన్ని పరిశీలించి పారిశుద్ధ్య పనులుపైన అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మపురి పట్టణంలో సోమవారం రోజు అధికారులు, నాయకులతో కలిసి పర్యటించడం జరిగిందని,గోదావరి నదిలో డ్రైనేజీ నీరు కలవకుండా యస్ టి పి నిర్మాణానికి పరిపాలన అనుమతుల కొరకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని,అదేవిధంగా కూరగాయలు అమ్మే వారికి ఇబ్బందులు కలగకుండా వేజ్ –నాన్ వేజ్ మార్కెట్లో ఉన్న గద్దెలను కూడా కూల్చేయాలనీ ఆదేశాలు ఇవ్వడం జరిగిందనీ,ధర్మపురి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు వసతి విషయంలో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అలయ అధికారులను ఆదేశించడం జరిగిందని,గత పాలకులు కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేయక పనులు అసంపూర్తిగా ఉండిపోవడం జరిగిందని,దాన్ని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బిల్లులు విడుదల చేయిస్థామనీ,మాత శిశు ఆసుపత్రి మిగులు పనులను పూర్తి చేయించి త్వరలోనే ప్రారంభిస్తామని,ఆటో డ్రైవర్లు ఆటో స్టాండ్ కావాలని కోరడం జరిగిందనీ,బస్ స్టాండ్ అవరలో కొంత స్థలం ఉందని మా దృష్టికి తీసుకురావడం జరిగిందని దానికి కూడా సంబంధిత అధికారులతో మాట్లాడి స్టాండ్ ఏర్పాటుకు కృషి చేస్తామని, అయోధ్య నుండి పాదయాత్రగా ధర్మపురి పుణ్యక్షేత్రానికి చేరుకున్న శ్రీరామ చంద్రుడు పాదుకలను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని,ఆ రామ చంద్రుడి మరియు లక్ష్మీ నరసింహ స్వామి వారి కృప కటాక్షాలు నియోజక వర్గ ప్రజానీకం పైన ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, రామాలయ ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో వారు ఎటువంటి కార్యక్రమం చేపట్టిన వారికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్,సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నర్సింహారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ ,శానిటైజ్ ఇన్స్పెక్టర్ గంగాధర్, సీనియర్ అసిస్టెంట్ అలువాలా శ్రీనివాస్,మండల నాయకులు సంఘనబట్ల దినేష్, జక్కు రవి, చిలుముల లక్ష్మణ్,వేముల రాజేష్, చిపిరిశెట్టి రాజేష్, రమేష్, అశెట్టి శ్రీనివాస్, వొజ్జల లక్ష్మణ్,జెసుకిరణ్ సుముక్,అప్పం తిరుపతి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడీ కేంద్రాలకు చిన్నారులను పంపించాలి

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 23, ప్రజాజ్యోతి**

ఆటపాటలతో పాఠాలు బోధిస్తూ పౌష్టికాహారం అందిస్తున్నామని.. చిన్నారులను తమ తల్లిదండ్రులు అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని కలెక్టర్ పమేలా సత్పతి విజ్ఞప్తి చేశారు. సోమవారం కరీంనగర్ రూరల్ మండలం చెర్లబూత్కూరు గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్ వాడీ కేంద్రానికి దాతలు బుట్టి శారద, విక్రమ్ అనే అక్కాతమ్ముడు సమకూర్చిన ఆట వస్తువులను అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు రూ. మూడు లక్షల విలువైన ఆట పరికరాలను పంపిణీ చేయడంపై బుట్టి శారద, విక్రమ్ ను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసేందుకు దాతలు కూడా ముందుకు రావాలని కోరారు. చిన్నారుల సంక్షేమానికి ప్రైవేటుకు ధీటుగా అంగన్వాడీ కేంద్రాల్లో సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్నతనంలో నేర్చుకునే మంచి అలవాట్లే.. మన ఉజ్వల భవిష్యత్తుకు దోహదం చేస్తాయన్నారు. ఆటపాటలతో చిన్నారుల్లో ఆత్మ విశ్వాసం, జ్ఞానం పెరిగేలా ప్రీస్కూల్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగడి కేంద్రాల పరిధిలోని చిన్నారుల వయసును బట్టి ఎత్తుకు తగ్గ బరువు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. చిన్నారుల ఎదుగుదలపై పర్యవేక్షిస్తూ.. నెలవారీగా వివరాలు నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రతి శుక్రవారం నిర్వహించే శుక్రవారం సభకు వచ్చి అన్ని వివరాలు తెలుసుకోవాలని మహిళలకు సూచించారు. అనంతరం పిల్లలకు అందిస్తున్న ఆహారం పరిశీలించారు. వంటగది నిర్మాణం చేపట్టాలని పలువురు గ్రామస్తులు కోరగా. నిధులు మంజూరయ్యాయని త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేస్తామని అధికారులు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అంతకుముందు విద్యార్థులు కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారు. అంతకుముందు అంగన్ వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రీ స్కూల్ కార్యక్రమాలను చిన్నారుల తల్లులు వివరించారు. కేంద్రానికి వచ్చిన తర్వాత చిన్నారుల్లో క్రమశిక్షణ పెరిగిందని.. సెల్ ఫోన్ చూడటం తగ్గించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, గ్రామ పంచాయతీ అధికారి సంజీవరావు, అర్బన్ ఎంఈఓ ప్రమోద, ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల, సింగిల్ విండో చైర్మన్ శ్యాం సుందర్, ఆట పరికరాల దాతలు బుట్టి శారద, విక్రమ్, రూరల్ ఎంఈఓ రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

(మొదటి పేజీ తరువాయి...)



పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 36, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు,మధు సుధను,జివాకర్ రెడ్డి,కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నీరాజనం కవితా సంకలనం ఆవిష్కరణ...



**జగిత్యాల టౌన్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి:**

జగిత్యాల కళాశ్రీ సాహితీ వేదిక సామాజిక మాధ్యమ సమూహ ప్రధాన సభ్యురాలు కవయిత్రి నీరజ చంద్రన్ రూపొందించిన నీరాజనం కవితా సంకలనాన్ని సోమవారం రోజున తిరుమల స్వామి వారి సన్నిధిలో మాతృమూర్తులచే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశ్రీ సమూహ ప్రతినిధులు కళాశ్రీ గుండేటి రాజు, అయిత అనిత, లక్కారాజు శ్రీ లక్ష్మీ, ఓదెల బిగంగాధర్, మాడిశెట్టి శ్రీనివాస్, పోపూరి మాధవి లత, నందిమల్ల మాధవి తదితరులు హర్షం వెలిబుచ్చారు.

## ప్రభుత్వ పక్షాన క్రిస్మస్ విందు



**చొప్పదండి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):**

రాష్ట్రప్రభుత్వ పక్షాన చొప్పదండి మండల కేంద్రంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## టిఎన్జీఓ కార్యాలయంలో క్రిస్మస్ సంబరాలు



**జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 23 ప్రజా జ్యోతి:**

జగిత్యాల జిల్లా టీఎన్జీవోల సంఘం తరఫున జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. టిఎన్జీఓల భవన్ లో ఉద్యోగులందరి సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ముందస్తు క్రిస్మస్ సంబరాలు జరుపుకున్నారు. జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా లోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు, జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలయజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ నాయకులు మహమూద్, రవి చంద్ర, శ్రీనివాస్ స్వామి, రాజేశం, సుగుణాకర్, మధుకర్, హరిప్రసాద్, నర్సయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్, మమత, శ్రావణి, షైని మాత్యు, స్వప్న, లావణ్య, కవిత, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కేవీకేని సందర్శించిన లోటస్ పాండ్ పాఠశాల విద్యార్థులు

### విద్యార్థుల సమక్షంలో జాతీయ కిసాన్ దివాస్ వేడుకలు





**జమ్మికుంట, డిసెంబర్23, ప్రజాజ్యోతి:**

జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాల కరెస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు ఆదేశాల మేరకు సోమవారం పాఠశాల విద్యార్థులు జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు.. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు వేణు గోపాల్, విజయ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.. రైతులు వ్యవసాయం చేస్తూ పంటలు పండిస్తూ దేశానికి ఏ విధంగా వెన్నెముకగా నిలుస్తున్నారో విద్యార్థులకు అవగాహన కల్పించారు..దేశ జనాభాలో దాదాపు 58% మందికి ఉపాధిని వ్యవసాయమే కల్పిస్తుందని తెలిపారరు..జాతీయ రైతు దినోత్సవం, కిసాన్ దివస్ ప్రతి ఏటా డిసెంబర్23న జరుపుకుంటున్నామని అన్నారు.. రైతుల సంక్షేమం కోసం తన జీవితమంతా అంకితం చేసిన మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జయంతిని నిర్వహించుకుంటున్నమని తెలిపారు... ఈ కార్యక్రమంలో లోటస్ పాండ్ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ తాబుసం, ఉపాధ్యాయులు కవిత, విద్యార్థులు పాల్గొన్నారు..

## అంతరాష్ట్ర దొంగల ముఠా సభ్యురాలు అరెస్ట్

### 31 తులాల బంగారం స్వాధీనం



**జగిత్యాల క్రైం డిసెంబర్ 23 ప్రజా జ్యోతి:**

జగిత్యాల పాత బస్టాండ్ లో జరిగిన చొరిలో పాల్గొన్న అంతర్రాష్ట్ర ముఠా సభ్యురాలుని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ రఘు చందర్ తెలిపారు . జగిత్యాల డిఎస్పీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో డిఎస్పీ రఘుచందర్ ప్రెస్ మీట్ మాట్లాడుతు వారం రోజుల క్రితం జగిత్యాల పట్టణంలోని పాత బస్టాండ్ లో జరిగిన చోరీ కేసులో 37 తులాల బంగారం దొంగతనం జరుగగా నేరస్థులను 4గురు మహారాష్ట్రలోని నాగపూర్ చెందిన వారుగా గుర్తించి అందులో ఒకరిని అరెస్ట్ చేశామని మిగితా ముగ్గురు నేరస్తులు పరారి లో ఉన్నారని తెలిపారు. ముఠాలోని సభ్యురాలు నుండి 37 తులాల బంగారం కు గాను 31 తులాల బంగారం రికవరీ చేశామని మిగితా 7 తులాల బంగారం, ముగ్గురు నేరస్థులను త్వరలో పట్టుకుంటమని తెలిపారు.

## ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు 36

### జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్



**ప్రజా జ్యోతి: జగిత్యాల్, డిసెంబర్ 23**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు,కలెక్టర్ (లోకల్ బాడి) గౌతమ్ రెడ్డి,కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 36, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు,మధు సుధను,జివాకర్ రెడ్డి,కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని పీవీకి ఘన నివాళులు






**చొప్పదండి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):** మాజీ ప్రధాని, భారతరత్న పి.వి. నరసింహారావు వర్ధంతి సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకుని పంట సాగులో ఆధునిక పద్ధతులు అవలంబిస్తూ అధిక దిగుబడులు తీస్తున్న పలువురు రైతులను కాంగ్రెస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పట్టణంలోని సెయింట్ మదర్ థెరిసా పాఠశాలలో నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం రమేష్ గౌడ్, చిలుక సంజీవ్, చిలుముళ్ళ స్వప్న, గుంటి స్వరూప, గర్షకుర్తి సునీత, ఈర్ల స్వామి, చుప్ప శ్రీనివాస్, జక్కుల అనిల్ కుమార్, పత్తిపాక నరేష్, పాలూరి ప్రసాద్, గాజంగి రాములు, నల్లాల అఖిల్, బూస భీమయ్య, కనుమల్ల రాజశేఖర్, ఇరుకుల్ల సంతోష్, తోడేటి విద్యాసాగర్, నెల్లి సంతోష్, యామ తిరుపతి, చీకట్ల రాజశేఖర్, బొడిగే తిరుపతి, శంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ విద్య వైజ్ఞానిక సదస్సులను జయప్రదం చేయండి

### యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్



**చొప్పదండి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):** నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 28,29,30 న మూడు రోజుల పాటు నిర్వహించే టిఎస్ యుటిఎఫ్ విద్యా వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు విద్యా రంగ అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ పిలుపునిచ్చారు.విద్యా రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు,ప్రభుత్వ విద్య బలోపేతంపై విస్తృతస్థాయి చర్చలో పలువురు మేధావులు వక్తలు ప్రసంగిస్తారన్నారు.ఇట్టి సదస్సుకు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ఆర్ అండ్ బి మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి,విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి,పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఇ వి నరసింహారెడ్డి, పార్లమెంట్ సభ్యులు,శాసనసభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారన్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమించేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.సదస్సు గోడపత్రికను రాగంపేట కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్ రావు ఆవిష్కరించారు.కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎల్లయ్య,భవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పీ.వీ. సేవలు చిరస్మరణీయం



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 23, (ప్రజాజ్యోతి)** భారత మాజీ ప్రధాని పి.వి. నరసింహా రావు గొప్ప రాజనీతిజ్ఞుడు, న్యాయవాది, పాత్రికేయుడు, బహుభాషా కోవిదుడు, తొలి తెలుగు ప్రధాని, మన జిల్లా వాసి కావడం,మన తెలుగు జాతికి ఎంతో గర్వకారణమని వక్తలు అభిప్రాయపడ్డారు.తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం, బ్రాహ్మణ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సంస్థ కార్యాలయంలో పీవీ నరసింహారావు 20వ, వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో వక్తలు మాట్లాడుతూ పి.వి. నరసింహారావు 1991లో మనదేశ ఆర్థిక సంక్షోభ సమయంలో వివిధ ఉదారవాద సంస్కరణలను ప్రవేశపెట్టి దేశం దివాలా తీయకుండా రక్షించిన మహనీయుడని, ఆయన జీవితం ఎందరికో ఆదర్శనీయమని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమానికి జిల్లా బ్రాహ్మణ సంఘం నాయకులు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పామరాజు రామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది దయాల ఓం ప్రసాద్, ఉద్యమకారులు గోపికృష్ణ, ప్రేమ్ చందర్ రావు, జి సత్యనారాయణ రెడ్డి, సంపత్ కుమార్, సత్యనారాయణ రాజు, గడప కోటేశ్ కుమార్ తదితరులు పాల్గొని పి.వి. కి ఘనంగా నివాళులు అర్పించారు.

# రైస్ మిల్స్ మహిళా కార్మికుల వేతనాలు పెంచాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు

**సుల్తానాబాద్ డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి)** రైస్ మిల్స్ లో పనిచేస్తున్న మహిళా కార్మికుల వేతనాలు పెంచాలని, సోమవారం సుల్తానాబాద్ రైస్ మిల్స్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులకు వినతి పత్రం అందజేసిన సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ సుల్తానాబాద్ రైస్ మిల్స్ లలో పనిచేస్తున్న మహిళా కార్మికుల వేతన ఒప్పందం జరిగి 3 సంవత్సరాలు గడుస్తోందని, ఈకాలంలో నిత్యవసర సరుకుల, వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని,పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న వేతనంపై రోజుకు 250 వేతనం పెంచాలని, భారదాన ఘట్టాలకు ప్రస్తుతం ఉన్న రేటు పై 20 రూపాయలు పెంచాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్, సెలవులు, బోనస్ తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని, మహిళా కార్మికులకు ప్రత్యేక వాష్ రూమ్స్ పని స్థలాల్లో ఏర్పాటు చేయాలని, వాషింగ్ అలవెన్సు ఇవ్వాలని, సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని తదితర డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ నాయకత్వానికి అందజేయడం జరిగిందని, ఈ డిమాండ్ నోటీస్ పై త్వరలోనే యూనియన్ నాయకత్వంతో చర్చలు జరిపి ఆమోదయోగ్యమైన ఒప్పందం చేసుకుందామని యజమానులు స్పందించారని అన్నారు. కావున రాబోయే రోజుల్లో సమస్యల పరిష్కారంకోసం జరిగే కృషిలో రైస్ మిల్లు లో పనిచేస్తున్న మహిళా కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు సుల్తానాబాద్ మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, గుమస్తాల సంఘం అధ్యక్షులు మాతంగి రాజమల్లు, రైస్ మిల్ మహిళ కార్మికుల యూనియన్ అధ్యక్షులు గున్నాల అన్నపూర్ణ కార్యదర్శి. తోడిచెర్ల స్వరూప. న్యాతరి లక్ష్మి .వెంకటమ్మ. శోభ. రమ. సునీత. ఈశ్వరమ్మ. లచ్చమ్మ. పద్మ. ఐలమ్మ. లత. మంగ తోపాటు పలువురు పాల్గొన్నారు



## మాజీ ప్రధానమంత్రి పి.వి నరసింహారావు వర్ధంతి వేడుకలు

### పి.వి సేవలు చిరస్మరణీయం

### మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్



**జమ్మికుంట, డిసెంబర్ 23, ప్రజాజ్యోతి:** జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్ ఆధ్వర్యంలో దిగవంత నేత బహుభాషా కోవిదుడు మాజీ ప్రధానమంత్రి పి.వి నరసింహారావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పివి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు..శ్రీకాంత్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశం నుంచి తెలుగువారిగా ఈ దేశానికి సేవలు అందించిన మొట్టమొదటి ప్రధానిగా విశేష సేవలు అందించిన ఘనత పి.వి దని అన్నారు..ముఖ్యమంత్రిగా ఎన్ని ఇబ్బందులు ఎదురైన ముఖ్యమంత్రి పదవి త్యాగం చేయాల్సి వస్తుందని తెలిసి కూడా అనేక సంస్కరణలు తీసుకొచ్చి, ముఖ్యంగా భూసంస్కరణలతో లక్షలాది మంది పేదలకు భూములు అందేలా కృషి చేసిన గొప్ప చరిత్ర పీవీ అన్నారు..భారతదేశం తీవ్రమైనటువంటి ఆర్థిక సంక్షోభానికి గురైన సందర్భంలో, ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశ చరిత్రలో గొప్పగా ఆర్థిక సంస్కరణలను అమలు చేసి, దేశ ఆర్థిక పరిస్థితుల్ని గాడిలో పెట్టిన గొప్ప చరిత్ర అని నాయకులు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు అన్నం ప్రవీణ్, ఉపాధ్యక్షుడు సాగర్, ప్రధాన కార్యదర్శి బీజిగిరి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పుల ప్రశాంత్, రాజేందర్, రాజు, జావిద్, అంజి, రాజ్ కుమార్, అస్రఫ్, వంశీ, మహేష్, నభి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి వెన్నుముక రైతన్న

### పొలం బాట పట్టిన ఆల్ఫోర్స్ విద్యార్థులు, ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి



**సుల్తానాబాద్ డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి)** వ్యవసాయదారిత దేశంలో వెన్నుముకగా నిలుస్తున్న దేశ రైతుల ఆత్మగౌరవాన్ని పెంచాల్సిన అవసరం ఉందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా సోమవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులు పొలం బాట పట్టారు. ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు తగిన గిట్టుబాటు లేక రైతులు ఎంతో మనోవేదనతో ఉంటున్నారని వారు ఆర్థికంగా ఎదగలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రైతులకు ఏ కష్టం లేకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మనం నిత్యం తినే ధాన్యాన్ని రైతులు ఎలా పండిస్తున్నారని తెలిపేందుకే ఆల్ఫోర్స్ విద్యార్థులను నేరుగా పంట పొలాల వద్దకు తీసుకెళ్లి వారి పడుతున్న కష్టాన్ని ప్రత్యక్షంగా చూపించడం జరిగిందన్నారు. రైతులు చేసే పనితీరును విద్యార్థులతో కలిసి నాట్లు వేయడం ఎరువు చల్లడం వంటివి చేసి విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటిక పలువురిని కంటతడి పెట్టించింది. అంతకుముందు పొలం వద్ద కేక్ కట్ చేసి మహిళ రైతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం రైతులు బండ మాధవి, రేణుక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## సీఎం కప్ క్రీడల్లో సత్తా చాటిన ఐపీఎస్ విద్యార్థులు



**సుల్తానాబాద్,డిసెంబర్ 23 ( ప్రజా జ్యోతి ):**

గ్రామ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎం కప్ టేబుల్ టెన్నిస్,ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్, బాక్సింగ్, అథ్లెటిక్స్,క్రీడా పోటీలలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియా ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక, ఆరోగ్యానికి దోహదపడతాయని, క్రీడల వలన ఏకాగ్రత పెరుగుతుందని, విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రాణించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ షాపు యధావిధిగా కొనసాగించాలి

### 10వ వార్డ్ ప్రజల ఆందోళన

**చొప్పదండి ,డిసెంబర్ 23 ( ప్రజా జ్యోతి ):**

చొప్పదండి పదవ వార్డులో ఉన్న 705 నెంబర్ రేషన్ షాపును యధావిధిగా కొనసాగించాలని ఆ వార్డు ప్రజలు తాసిల్దార్ నవీన్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. రేషన్ షాపును వేరే చోటికి తరలించారని, దీనివల్లతాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొన్నారు. పదో వార్డులో 705 నెంబర్ గల రేషన్ షాపు గత 30 సంవత్సరాల నుండి ఇక్కడే కొనసాగుతున్నదని, ప్రస్తుతం ఇతర చోటికి తరలింపు వల్ల వృద్ధులు, వికలాంగులకు రేషన్ బియ్యం తీసుకోవడం ఇబ్బందికరంగా మారిందన్నారు. గతంలో నిర్వహించిన చోటనే రేషన్ షాపు యధావిధిగా కొనసాగించాలని అభ్యర్థించారు.

## జగిత్యాల ఆల్ఫోర్స్ కృష్ణానగర్, శివవీధి పాఠశాలలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 23, ప్రజా జ్యోతి:**

పండుగల ద్వారా సంతోషం వెలువిరుస్తుందని మరియు సోదర భావాన్ని పెంపొందించడం జరుగుతుందని మరియు ఏసుక్రీస్తు శాంతికి చిహ్నమని, సుఖసంతోషాలకు నిలయమని, వారు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కడు అనుసరించి సమాజంలో ఉత్సాహంగా మరియు ఉల్లాసంగా ముందుకు సాగి ఉత్తమమైన జీవితాన్ని కొనసాగించాలని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల కృష్ణానగర్ ఆల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్ మరియు శివవీధి ఆల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్లో అల్ఫోర్స్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్వాహకులు తెలిపారు. అంతకుముందు వారు శాంతాక్లాస్ నీ పరిచయం చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్రైస్తవులు క్రమం తప్పకుండా వారు ప్రవేశపెట్టినటువంటి బోధనలను పాటించడం చాలా శుభ పరిణామమని తెలియజేస్తూ వారానికి ఒకసారి వారు చేపట్టేటువంటి సామూహిక ప్రార్థనను. లోక సంరక్షణకు చాలా ఉపయోగ పడే విధంగా –ఉంటుందని కొనియాడారు. ఏసుక్రీస్తు జన్మించిన విధానం లోకానికే రక్ష లాంటిదని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు తెలిపినటువంటి ఏసుక్రీస్తు జన్మవృత్తాంతం మరియు వారు అలపించిన గేయాలు ఆలోచిపంపజేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ బృందం, తల్లితండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కోరపల్లి చెరువు కాపాడాలని ప్రజావాణిలో ఫిర్యాదు

### సబ్ స్టేషన్ వద్దు – చెరువే ముద్దు

**జమ్మికుంట,డిసెంబరు 23, ప్రజాజ్యోతి:**



జమ్మికుంట మండలంలోని కొరపల్లి చెరువుని, సబ్ స్టేషన్ నిర్మాణం నుండి కాపాడాలని ప్రజావాణిలో కలెక్టర్ కి వినతి పత్రం అందించినట్లు కొరపల్లి నివాసి తాటికంటీ దిలీప్ కుమార్, ప్రజాపతి ప్రకాష్,వంశీ తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరపల్లి నుండి జమ్మికుంట వెళ్తున్న ప్రధానరహదారిని అనుకుని ఉన్న కోరపల్లి పెద్ద చెరువులో విద్యుత్ అధికారులు ఫుల్ ట్యాంక్ లెవల్ పరిధిలో మట్టి పోసి చెరువును ఆక్రమించి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మిస్తున్నారని అన్నారు..ఇదే విషయమై జమ్మికుంట తహశీల్దార్ కి అక్టోబర్ నెలలో వినతి పత్రం అందజేశామని ఫలితం లేక ప్రజావాణి లో వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.గత కాలంలో సుమారు 1988 నుండి సంవత్సరంలో 400 ఎకరాల పైగా విస్తీర్ణం కలిగిన కోరపల్లి చెరువు భారీ వర్షాకాలంలో చుట్టుపక్కల ఉన్న జమ్మికుంట చెరువు, సైదాబాద్ చెరువు వర్షపు నీరు అంతా కోరపల్లి గ్రామ చెరువు లో చేరి నీటి ప్రవాహం తట్టుకోలేక చెరువు ఆనకట్ట రెండు వైపులా గండి కొట్టి చెరువు కింద ఉన్న వందలాది ఎకరాల వరి పంట రైతులకు నష్టం జరిగిందని ఆ విపత్తు జరిగిన ఐదు సంవత్సరాల వరకు రైతులు ఎటువంటి పంట వేసుకోలేని పరిస్థితి ఏర్పడిందని జమ్మికుంట తహశీల్దార్ కి ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని తెలిపారు.. వర్షాకాలంలో చుట్టుపక్కల ఉన్న చెరువు నీరు కోరపల్లి చెరువులో చేరినప్పుడు నీటి సామర్థ్యం పెరిగి స్టేషన్ లోకి నీరు చేరి విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని అక్రమంగా నిర్మిస్తున్న విద్యుత్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాన్ని ఆపివేయాలని తెలిపారు..

# లేని చర్చికి ప్రజా ప్రతినిధుల నుండి ప్రోసిడింగ్ కాపీలు తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### –అడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన, హిందూ సంఘాలు నాయకులు

**ధర్మపురి (డిసెంబర్ 23)ప్రజా జ్యోతి:**

జగిత్యాల జిల్లా రాయపట్నం గ్రామంలో లక్షట్ పేట్ గ్రామస్తుడు డైన అవునూరి యేసయ్య అన్యమత ప్రచారం చేస్తూ బలవంతపు మత మార్పిడులకు పాల్పడుతూన్నాడు. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ గ్రామంలో లేనటువంటి చర్చి కొరకై ప్రజాప్రతినిధులను తప్పు ద్రోవ పట్టిస్తూన్నారు. చర్చి నిర్మాణం కై ప్రొసైడింగ్ కాపీలను మంజూరు చేపించుకుంటు ప్రజలను, ప్రజా ప్రతినిధులను మోసం చేస్తున్న డాని అవునూరి యేసయ్య పై చట్టరీత్యా చర్యలు తీసుకోగలరని కోరుతూ సోమవారం మధ్యాహ్నం జగిత్యాల అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డికి హిందూ సంఘాల నాయకులు ఫిర్యాదు చేసినారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, హిందు వాహిని నాయకులు వేముల సంతోష్, జిట్ట వేణి అరుణ్ కుమార్, శ్రీకాంత్,గొల్ల



శ్రీకాంత్, ముక్కెర అంజి,ముక్కెర నరేష్,పిట్టల భీమ్,గోపతి ఏంజిత్,కంద్రపు రమేష్, జోగానిపల్లి వెంకటేష్, అక్కల వేణు,గోపతి చంద్రయ్య,కంద్రపు లక్ష్మణ్, గోపతి సుధాకర్, కస్రపు వెంకటేష్ పాల్గొన్నారు.

# పల్లె పల్లెల్లో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు



**రాయికల్, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి**

రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో F.P.C.L. ఆధ్వర్యంలో ఈ రోజు రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో పంట మార్పిడి గురించి, సస్యారక్షణ పద్ధతుల గురించి aeo సుమలత వివరించారు. F.P.C.L చైర్మన్ అత్తినేని శంకర్ మాట్లాడుతూ దేశానికి రైతు ప్రాముఖ్యత ఎంతో ఉందని భూమి స్వచ్ఛతను కాపాడుతూ ఆరోగ్యకరమైన పంటలను సమాజానికి అందించాల్సిన బాధ్యత రైతుపై ఉన్నదని, రైతులు సంగటితంగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమౌతుందని అది F. P. C. L తో మాత్రమే సులభం అవుతుంది. అనేక రకాల గ్రాంట్లు F. P. O కు ఉంటాయి కావున అల్లీపూర్ మరియు చుట్టుపక్కల గ్రామాల రైతులు F. P. C. L లో సభ్యత్వం తీసుకొవాలని సూచించారు. మన ఆదాయం పెంపుతో పాటు సంస్థ అభివృద్ధి సాధ్యమాఔతుందని వివరించారు. ఆధునిక పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం గురించి మెక్కొండ రాంరెడ్డి, తంగేళ్ల రమేష్ లు వివరించారు. మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రం మంచిగా నిర్వహించారని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో అధిక దిగుబడి సాధించిన రైతులను, ceo రాకేష్ ను, aeo ను సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ రాజలింగం, కోర్డినేటర్ అనిల్ , డైరెక్టర్లు ఎంబారి వెంకటేష్, రత్నాకర్ రావు, తిరుమల శంకర్, అత్తినేని రాజన్న, ఒరగంటి రాజలింగం రాజారెడ్డి, దేవేందర్ రావు, మరియు కట్ట రాజేష్, ఒరగంటి రాజు మరియు రైతులు పాల్గొన్నారు.

# మొక్కులు తీర్చుకున్న రామరాజ్యం ట్రస్ట్



**ధర్మపురి (డిసెంబర్ 23)ప్రజా జ్యోతి:**

భాగ్యనగరం సంగెం రామటెంకి నుండి బంగారు శ్రీ రామ పాదుకలను తీసుకుని పాదయాత్రగా బయలుదేరి సోమవారం రోజు జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానము వరకు వచ్చి రామరాజ్యం ట్రస్ట్ వారు



మొక్కులు తీర్చుకున్నారు. తదుపరి ఇక్కడి నుండి నిర్మల్ మీదుగా అయోధ్య వరకు వెళ్లి శ్రీ రామ దర్శనం చేసుకుంటామని చెప్పియున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ , రామరాజ్యం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు దేవేందర్ రెడ్డి , చిలుకూరి బాలాజీ శివాలయం అర్చకులు సురేష్ మహారాజ్, శిష్య బృందం , భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

**రైతులకు అండగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం**

**నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్.**

*జమ్మికుంట, డిసెంబర్23,ప్రజాజ్యోతి :*



హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు రైతులకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ జాతీయ రైతు దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.. ఈసందర్భంగావారు మాట్లాడుతూ వ్యవసాయంలోనే సాయం ఉందని అలాంటి వ్యవసాయం చేసే ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. గతంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలం నుండి రైతుల సంక్షేమానికి కృషి చేసిందని దాంట్లో భాగంగానే దేశంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి విధంగా రైతులకు రుణమాఫీ చేసి వారి రుణాన్ని తీర్చుకుందని,అలాగే సన్న రకాలు వేసిన ప్రతిరైతుకు మద్దతుధరతో పాటు 500 బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలబడ్డామని,అంతేకాకుండా వచ్చే సంక్రాంతి నుండి గతంలో ఇబ్బడి ముబ్బడిగా ఇచ్చినటువంటి రైతు బంధు నిధులను పక్కదారి పట్టకుండా రైతు భరోసా పేరుతో పక్కగా ఇస్తున్నామని అన్నారు.రైతులకు నాణ్యమైన కరెంట్ ఇచ్చి వారికి బాసటగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు.ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో రైతులతో కాసేపు మాట్లాడారు.ప్రణవ్ కు రైతులు నాగలిని బహుకరించారు.ఈ కార్యక్రమంలో రైతులు,నాయకులు పాల్గొన్నారు.

# మిద్దె తోట సాగులో జమ్మికుంట వాసికి రాష్ట్ర స్థాయి అవార్డు

**ఐదు ఏండ్లుగా మిద్దె తోట సాగుచేస్తున్న పుల్లూరి రాజ్యలక్ష్మి**

**తుమ్మేటి రఘోత్తమ రెడ్డి – రైతునేస్తం పురస్కారం**

*జమ్మికుంట, డిసెంబర్23,ప్రజాజ్యోతి :*





జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ నగర్ కి చెందిన పుల్లూరి రాజ్యలక్ష్మి మిద్దె తోట నిర్వహిస్తూ సహజ సిద్ధమైన కూరగాయలు,పండ్లు పండిస్తూ మంచి ఫలితాలు పొందుతున్నారు ..కాగా 2021సంవత్సరం నుంచి రైతునేస్తం ఫౌండేషన్ వారు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయిలో మిద్దె తోట నిర్వాహకులకు ఇచ్చే రాష్ట్ర స్థాయి అవార్డ్ కి జమ్మికుంట కి చెందిన పుల్లూరి రాజ్యలక్ష్మి సోమవారం గుంటూరు సమీపంలోని కొర్నెపాడు వద్ద గల రైతు నేస్తం కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి.హెచ్ ద్వారకా తిరుమల రావు, ఐ.పి.ఎస్, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లిరావు ఐ. ఏ. ఎస్ సమక్షంలో అవార్డ్ ప్రధానం చేశారు...ఇందులో రెండు రాష్ట్రాల నుంచి 29 మందికి, బెంగుళూరుకు చెందిన ఒకరికి అవార్డులు ప్రదానం చేశారు..ఈ సందర్భంగా రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ పద్మశ్రీ అవార్డు గ్రహీత యడ్లపల్లి వేంకటేశ్వరరావు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో మిద్దెతోటలు, పెరటి తోటలు చేస్తూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న వారికి ఈ అవార్డులు ప్రదానం చేస్తున్నారు. విష రసాయానిక ఎరువులు పురుగుమందులు వాడని ఆహార దినుసులు, కూరగాయలు, ఆకుకూరలు పండించడాన్ని రైతూనేస్తం ప్రోత్సహిస్తున్నది. గత 10 సంవత్సరాలుగా తుమ్మేటి రఘోత్తమ రెడ్డి మిద్దెతోటలను పెరటి తోటలను విరివిగా ప్రచారం చేస్తున్నారు. వారి పేరున రైతు నేస్తం ఒక అవార్డును నెలకొల్పి ప్రతి ఏటా అవార్డులు అందిస్తున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుమ్మేటి రఘోత్తమ రెడ్డి,రైతులు పాల్గొన్నారు..

# అనుమతులు లేని హాస్పిటల్ మూసివేయాలని కలెక్టర్ ఫిర్యాదు

**యాజమాన్యం పై డాక్టర్ పై చర్యలు తీసుకోవాలి**

**టిఆర్ఎస్వి నాయకులు కాసర్ల ప్రవీణ్ కుమార్**

*జమ్మికుంట, డిసెంబర్23,ప్రజాజ్యోతి :*



జమ్మికుంట పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా అమృత న్యూరో హాస్పిటల్ వైద్య సేవలు అందిస్తూ ప్రజలను మోసం చేస్తున్న యాజమాన్యం పై, డాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో కలెక్టర్ ఫిర్యాదు చేసినట్లు టిఆర్ఎస్వి నాయకులు కాసర్ల ప్రవీణ్ కుమార్ తెలిపారు.. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ గతంలో జిల్లా వైద్య అధికారి కి పిర్యాదు ఇవ్వగా అమృత కార్డియాలాజి, న్యూరో పేరుతో ఉన్న హాస్పిటల్ మూసివేసినట్టు జిల్లా వైద్య అధికారులకు తెలిపి మళ్లీ అమృత న్యూరో హాస్పిటల్ పేరుతో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా పేద ప్రజల అనారోగ్యాన్ని ఆసరాగా చేసుకొని అధిక ఫీజులతో అనవసరపు టెస్టుల పేరుతో అక్రమంగా పైసలు దోచుకుంటున్నారు అని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కరీంనగర్ గారికి ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకుండా ప్రైవేట్ హాస్పిటల్ వారికీ సహకరిస్తూ వస్తున్నారని అన్నారు.. అనుమతులు లేకుండా నడుస్తునటువంటి అమృత న్యూరో హాస్పిటల్ పై, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు..హాస్పిటల్ ను మూసివేసి పేద ప్రజలకు న్యాయం చేయకపోతే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ని కలిసి ఫిర్యాదు చేస్తానని తెలిపారు..

# నాకు బాకీ ఉన్న డబ్బులను అడుగుతే నాపై తప్పుడు ఆరోపణలు

*సుల్తానాబాద్ డిసెంబర్ 23(ప్రజాజ్యోతి)*




దళితురాలు అని చిన్న చూపుతో నాపై తప్పుడు ఆరోపణ చేస్తున్నారని రెబల్లేపల్లి గ్రామానికి చెందిన ఇరుగురాళ్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సుల్తానాబాద్ మండలంలోని చిన్న బొంకూర్ అనుబంధ గ్రామం రెబల్లేపల్లి గ్రామానికి చెందిన ఇరుగురాళ్ల కవిత సుల్తానాబాద్ లో సోమవారం విలేకరులసమావేశంలో మాట్లాడుతూ 2021 ఏప్రిల్ లో మహిళా సంఘం వివో గా పనిచేశారు. ఆ సమయంలో తేజ మార్గదర్శి గ్రూపు సభ్యులకు రుణాలు ఇప్పించగా నెల నెలకు సక్రమంగా సభ్యులు డబ్బులు చెల్లించకపోవడంతో పలుమార్లు సంఘం సమావేశాలు నిర్వహించి సభ్యులకు తెలియపరచిన వారు కట్టలేదని కవిత తెలిపారు .అదే సమయంలో నేను అనారోగ్యంతో కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందాను. ఆసుపత్రిలో ఉన్న సమయంలో సిసి మేడం వివో కు సంబంధించిన పుస్తకాలను నా ఇంటి నుండి తీసుకువెళ్లారు. ఈనెల 21వ తేదీన శ్రీనిధి పొదుపు గ్రూపు కు కి సంబంధించిన లెక్కలు చేస్తుండగా ఉషన అన్వేష్ తన తండ్రి ఉషన రాజయ్య నాపై గొడవకు దిగి నిన్ను ఎన్నటికున్న చంపుతా అంటూ బెదిరిస్తూ మహిళా అని కూడా చూడకుండా నోటికి ఇష్టం వచ్చినట్టు బూతు మాటలు తిడుతూ నాపై దాడి చేసే ప్రయత్నం చేశారంటూ తెలిపారు ఒక దళిత మహిళ అని చిన్న చూపుతో నాపై ఆరోపణలు చేసి నన్ను మానసికంగా హింసిస్తున్నారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. నాపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని కవిత తెలిపారు. మహిళా సంఘం గ్రూపులలో నేను అవినీతికి పాల్పడ్డానని నాపై తప్పుడు ఆరోపణ సరికాదని అన్నారు .గత కొన్ని సంవత్సరాల కిందట భూషణ అన్వేష్ కు 50వేల రూపాయలు అప్పుగా ఇవ్వగా ఆ డబ్బులు అడిగితే గొడవకు దారి తీసే ఉద్దేశంగా వ్యవహరిస్తున్నాడని కవిత తెలిపారు. గతంలో తన పిల్లలకు స్కూల్ ఫీజు కట్టుమని నేను 20వేల రూపాయలను ఉషన వేణి అన్వేష్ కు ఇస్తే స్కూల్ ఫీజు చెల్లించకుండా తన సొంతానికి అన్వేష్ వాడుకున్నాడని నా డబ్బులను అడుగుతే నాపై ఉ షన అన్వేష్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని ఇరుగు రాళ్ల కవిత ఆవేదన వ్యక్తం చేసింది. గ్రామంలో నాపై తప్పుడు ప్రచారం చేస్తూ నన్ను మానసిక ఆవేదనకు గురి చేస్తున్న పోషణ అన్వేష్ పై తగు చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశానని ఇరుకు రాళ్ల కవిత విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు.

# అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా పని చేస్తున్నాం

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



*కరీంనగర్ రూరల్, డిసెంబర్ 23,ప్రజాజ్యోతి,*

అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా పని చేస్తున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు,కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో పలు అభివృద్ధి పనులకు సోమవారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన ప్రారంభోత్సవాలు చేశారు.రూ.10 లక్షలతో మహిళా సమాఖ్య భవనానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం ఆరు లక్షల వ్యయంతో అయిదు కూడళ్ళలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభం చేశారు.ఈసందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజల కోరిక మేరకు అవసరమైన దగ్గర అభివృద్ధికి నిధులు వెచ్చిస్తున్నామని రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలాంటివని త్వరలో రేషన్ కార్డులు కూడా ఇవ్వబోతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మడుపు మోహన్, బానోతు శ్రవణ్ నాయక్, పిట్టల రవీందర్, డి.ఈ రాజేంద్రప్రసాద్, కంకణాల అనిల్ కుమార్, శంకరయ్య, నిర్మల, అంజమ్మ, మాధవి పాల్గొన్నారు.

# కార్పొరేషన్ వద్దు.. పంచాయతే ముద్దు

## కార్పొరేషన్‌లో చింతకుంటను విలీనం చేయొద్దని రాస్తారోకో

### గ్రామ ప్రజలు, ఉపాధి హామీ కార్మికులు రోడ్డుపై బైఠాయింపు



**కరీంనగర్ రూరల్, డిసెంబర్ 23, ప్రజాజ్యోతి,**

చింతకుంట గ్రామాన్ని కార్పొరేషన్ లో విలీనం చేయొద్దని గ్రామ ప్రజలు, ఉపాధి హామీ కార్మికులు డిమాండ్ చేస్తూ కార్పొరేషన్ వద్దు.. పంచాయతే ముద్దు అంటూ సోమవారం చింతకుంట కెనాల్ వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు, ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ అభివృద్ధి మాటున తమ గ్రామాన్ని కరీంనగర్ కార్పొరేషన్ లో కలపొద్దన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా గ్రామసభ నిర్వహించకుండా ఏకపక్షంగా దొడ్డుదారిలో కరీంనగర్ కార్పొరేషన్ లో విలీనం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు, పన్నులు, నల్లాబిల్లులంటూ తమ నడ్డీ విరిచే ప్రయత్నం చేస్తున్నదంటూ సర్కారుపై మండిపడ్డారు. ఇంటి పర్మీషన్ కావాలన్నా ఏ చిన్న పని కోసమైనా పనులన్నీ వదులుకొని మున్సిపాలిటీకి వెళ్లాల్సి వస్తుందన్నారు. తమ బతుకులు బాగుపడాలంటూ గ్రామపంచాయతీగానే ఉండాలని కోరారు. రాస్తారోకో అనంతరం ఉపాధిహామీ కార్మికులు, గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ ను కలిసి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విలీన ప్రక్రియను నిలిపివేయుటకు కృషి చేయాలని వినతి పత్రం అందజేశారు,

**అభివృద్ధి కుంటుబడడం ఖాయం**

**—భూక్యా తిరుపతి నాయక్, మాజీ వైస్ ఎంపీపీ కొత్తపల్లి,**

చింతకుంట గ్రామ పంచాయతీగా ఉంటేనే ఎంతో అభివృద్ధి చేసుకుంటున్నాం. కార్పొరేషన్ లో కలిస్తే మా గ్రామం డివిజన్ గా మారి అభివృద్ధి పూర్తిగా కుంటుబడడం ఖాయం. విలీనం కావడం వల్ల ఇంటి టాక్స్, నల్ల ట్యాక్సులు పెరిగిపోతాయి, రియల్ ఎస్టేట్ పెరిగి సామాన్యులు భూమి కొనలేని పరిస్థితి ఏర్పడుతుంది, మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ విలీనియప్రక్రియను ముఖ్యమంత్రితో మాట్లాడి విలీనియా పక్రియను తక్షణమే నిలిపివేయాలి,



**ఉపాధి హామీ కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం**

**ప్రశాంత్, చింతకుంట**

చింతకుంట ప్రస్తుతం గ్రామ పంచాయతీగా ఉండడం వల్ల కనీసం ఉపాధి పనులు అయినా చేసుకొని బతుకుతున్నాం. కార్పొరేషన్ లో విలీనం చేస్తే గ్రామంలో ఉపాధి పనులు కూడా ఉండవు. ఉపాధి హామీ కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉంది సుమారు 1000 మంది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుంది, ఇక మేము కష్టం చేసిన డబ్బులన్నీ పన్నులు కట్టడానికే సరిపోతుంది. దీంతో జీవించడం కూడా కష్టంగా మారుతుంది. అందుకే మా గ్రామాన్ని ఎక్కడా కలుపొద్దు గ్రామ పంచాయతీగానే ఉంచాలి.



## కరాటే పోటీల నిర్వాహణ



**జగిత్యాల అర్బన్, డిసెంబర్ 23, ప్రజా జ్యోతి**

ఈరోజు స్థానిక లింగంపేట లో కరాటే బెల్ట్ ప్రధాన ఉత్సవం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సుమారుగా 40 విద్యార్థిని విద్యార్థులు బెల్ట్ టెస్ట్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. బెల్ట్ టెస్ట్ చీఫ్ ఎగ్జామినర్ రచ్చ శ్రీనివాస్ బాబు గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినట్లు. కోచ్ ఆరుముల పవన్ తెలిపినారు, ఈ కార్యక్రమంలో జగిత్యాల డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ మూవీస్ గారు మరియు ఇన్స్ట్రక్టర్ p.ఆకాష్ m.రాజ్ కుమార్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో స్వాములకు భిక్ష అన్న ప్రసాదం ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల టౌన్ ఆధ్యాత్మికం, డిసెంబర్ 23, ప్రజా జ్యోతి:**

జగిత్యాల పట్టణము లోని అయ్యప్ప ఆలయంలో కుటుంబ సమేతంగా అయ్యప్పస్వామి దర్శించుకొని పూజలో పాల్గొన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ధర్మపురి శాసన సభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వామి కూడా పాల్గొన్నారు . పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొని అనంతరం అయ్యప్ప స్వాములకు ఏర్పాటు చేసిన భిక్ష అన్న ప్రసాదం అందజేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వామి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందచేసిన యమ్ .ఎస్ సి సి సభ్యులు



**జగిత్యాల అర్బన్, డిసెంబర్ 23, ప్రజా జ్యోతి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారి నివాసం ఇందిరా భవన్ లో యం యస్ సి సి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వారు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారికి వినతిపత్రం అందజేశారు. యం. యస్. సి. సి జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ జగిత్యాల వారు తెలంగాణ ప్రభుత్వం ద్వారా వేతనం పొందుతూ చేయూత పథకం కింద పొందిన బీడీ కార్మికుల పింఛన్ పొందిన పింఛన్ తిరిగి చెల్లించి జమ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది . కానీ అప్పుడు మా వేతనం బిలో ప్రాపర్టీ లైన్ లో ఉండి అర్హతతో పింఛన్ పొందాం మా సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలి అని తెలిపారు. సానుకూలంగా స్పందించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు మీ సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు.

## సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు..

### టి. శరణ్య ఆర్. శైలజ ఆర్. హారిక టి. సహస్ర.. బాస్కెట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సంపాదించిన విద్యార్థినిలు

### అభినందనలు తెలిపిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 23, ప్రజా జ్యోతి:**

సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్లో చదువుతున్న విద్యార్థులు టి.శరణ్య ఆర్.శైలజ ఆర్.హారిక టి.సహస్ర..బాస్కెట్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు పాఠశాల పీడి రాధిక మా ప్రతినిదికి తెలిపారు. ఈనెల 26 నుండి హైదరాబాదులో జరిగే సీఎం కప్ పోటీల్లో వారు పాల్గొననున్నట్లు వివరించారు.. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించి ధ్రువపత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మరింతగా క్రీడల్లో రాణించి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ రామానుజన్.. జి జయ శ్రీలత ఉపాధ్యాయులు ..రజాక్. కమలాకర్ రెడ్డి, కరుణాకర్, శ్రీనివాసరెడ్డి ,రజిత రాజేందర్, ఉమేర సత్యనారాయణ, కుమార్, తదితరులు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల రూరల్, డిసెంబర్ 23, ప్రజా జ్యోతి:**

జగిత్యాల మండలంలోని పొలాస గ్రామంలో షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం జరిగి ఎడెల్లి గంగారాం గారి ఇల్లు పూర్తిగా కాళీ పోవడంతో పరిశీలించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారి వెంట మాజీ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గాజంగి నందన్న షాహిద్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు...

## సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు జగిత్యాల ప్రభుత్వ ఓల్డ్ హై స్కూల్ విద్యార్థులు ఎంపిక..



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 23, ప్రజా వార్త:**

ఈనెల 15 నుండి 21 వరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలలో వివిధ విభాగాల్లో ఓల్డ్ స్కూల్లో చదువుతున్న ఐదుగురు విద్యార్థులు ఈనెల 27 నుండి జనవరి 5 వరకు హైదరాబాదులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు బాస్కెట్బాల్ విభాగంలో వి అఖిల్ బి శ్రీరామ్ స్విమ్మింగ్ లో టి అక్షిత్ బాక్సింగ్ లో లోకేష్ లాంగ్ జంప్ లో టి అక్షిత్ ఎంపికయ్యారు ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ చంద్రకళ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్, సురేందర్, మోటూరి శ్రీనివాస్, సంజీవయ్య, మల్లికార్జున్, సావిత్రి ,రజిని ఎంపికైన పిల్లలను అభినందించారు

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కారించాలి

### అదనపు కలెక్టర్ డి.వేణు

*పెద్దపల్లి / సుల్తానాబాద్ డిసెంబర్ 23(ప్రజా జ్యోతి)*



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులకు తెలిపారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. మంథని పట్టణానికి చెందిన ఏ. శంకర్ గౌడ్ మంథని గీత పారిశ్రామిక సహకార సంఘం పరిధిలోని కే.శంకర్ గౌడ్ అనుమతి లేకుండా ఈత తాటి చెట్లను గీస్తున్నారని,ఇతనిపైఫిర్యాదుచేసినప్పటికీ సీఐ అధికారి ఎటువంటి చర్యలు తీసుకోలేదని, సంబంధిత అధికారిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకుని గీత కార్మికులు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా అబ్కారీ శాఖ అధికారి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రామగుండం 6వ డివిజన్‌కుచెందినఎం.లక్ష్మన్‌వృద్దాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ధర్మారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బి.సంతోష్ నాయక్ తనకు కార్పొరేషన్ ద్వారా టీ స్టాల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, నాయందు దయ తలిచి దానికి సంబంధించిన డబ్బులు త్వరగా వచ్చేటట్లు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారికి రాస్తూ విచారించి వెంటనే చర్యలు చేపట్టాలని అదుపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నకు సమాజంలో సముచిత స్థానం దక్కాలి..





### బొమ్మనపల్లి విస్డం హైస్కూల్లో ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు..

*చిగురుమామిడి డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి)*



దేశానికి అన్నం పెట్టే రైతన్నకు సమాజంలో సముచిత స్థానం ఇవ్వాలని విస్డం ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ కంది సంధ్య,ప్రిన్సిపాల్ నెల్లి శ్రీనివాస్ లు అన్నారు.జాతీయ రైతు దినోత్సవంను పాఠశాలలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు.భారతదేశపు రైతుల విజేతగా గుర్తింపు పొందిన భారత మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జన్మదినోత్సవంను పురస్కరించుకొని బొమ్మనపల్లి విస్డం హైస్కూల్ పాఠశాల విద్యార్థులు రైతుల వేషధారణలో రైతుల కష్టాన్నీ వ్యవసాయం యొక్క గొప్పతనాన్ని వివరించే ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందర్నీ ఎంతగానో ఆకట్టుకుంది.విద్యార్థులు తమ వినయాలతో వ్యవసాయ పనులు చేస్తూ అందరిని ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కంది సంధ్య,ప్రిన్సిపాల్ నెల్లి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ రైతన్నకి మంచి రోజులు రావాలని సమాజంలో సముచిత స్థానం రావాలని, విద్యార్థులకు కూడా భవిష్యత్తులో రైతంగాన్ని వృత్తిగా ఎంచుకొని వ్యవసాయంలో భారతం అగ్రగామిగా నిలపాలని ఆకాంక్షించారు.తల్లిదండ్రులు కష్టపడి చేస్తున్న వ్యవసాయ పనులతో విద్యార్థులను నడిపిస్తున్నారని,వ్యవసాయం పనితీరు విద్యార్థులకు తెలియాలని రైతు దినోత్సవాన్ని తమ పాఠశాలలో ఘనంగా నిర్వహించినట్లు వారు తెలిపారు.

## డబ్ల్యూ.ఏ.టి.జి ఆధ్వర్యంలో వాటర్ ప్యూరిఫైయర్ అందజేత...

### సంస్థను అభినందించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి

### మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపు..

*చిగురుమామిడి డిసెంబర్ 23(ప్రజా జ్యోతి)*



ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,వాషింగ్టన్‌తెలంగాణఅసోసియేషన్‌ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నవారిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌కందితిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు.సోమవారంకరీంనగర్‌జిల్లాచిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ మోడల్ స్కూల్ కు వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్‌వారుదాదాపు లక్ష 5వేల రూపాయల విలువగల రిఫ్రిజిరేటర్,వాటర్‌ప్యూరిఫైయర్ ను అందజేయగా వాటిని తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.వాషింగ్టన్ లో ప్రవాస తెలంగాణ వాసులు వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ ను 2014లో స్థాపించి,సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలను అమెరికాలోని పిల్లలు తెలుసుకునేలా తెలంగాణ ఏర్పాటు దినోత్సవం,బతుకమ్మ సంబరాలు,వన భోజనాలు ఇతర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధి పన్యాల రాజశేఖర్ రెడ్డి తెలిపారు.వాటితోపాటు తెలంగాణ వ్యాప్తంగా వాట్ జీ హెూప్ ప్రోగ్రాం ద్వారా ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందజేస్తున్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని చైర్మన్ తిరుపతి రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు.విదేశాలలో ఉండి కూడా వారు చదువుకున్న ప్రభుత్వ పాఠశాలలపై ప్రేమతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు పన్యాల నాగార్జున్ రెడ్డిని,ఉపాధ్యక్షుడు రాజేష్ ను,ప్రధాన కార్యదర్శి ఐలేని గిరీష్ రావును మండల ప్రజలు అభినందిస్తున్నారు.పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయ బృందం వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పావని, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అర్జిత్ కౌర్, అసోసియేషన్ ప్రతినిధి పన్యాల రాజశేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ సాంబారి బాబు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్,గజ్జేల రాములు,ఎలగందుల లక్ష్మణ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకు అల్లు అర్జున్ క్షమాపణలు చెప్పాలి..



*మెట్ పల్లి, డిసెంబర్ 23, ప్రజా జ్యోతి:*

పట్టణంలోని టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు నివాసం లో విలేకరుల సమావేశం లో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ సినీనటుడు అల్లు అర్జున్ వెంటనే సీఎం రేవంత్ రెడ్డి కి క్షమాపణ చెప్పాలని అని డిమాండ్ చేశారు. తన ఇమేజ్ ను దెబ్బ తిశారంటూ సీఎం వ్యాఖ్యల పై అల్లు అర్జున్ ఏదరు దాడి చేయడం తగదని వ్యాఖ్యనించారు. అస్పత్రి లో చికిత్స పొదుతున్న బాలుడు శ్రీ తేజ్ ను పారామర్శించెందుకు తన లీగల్ టీం ఒప్పుకోలేదని అల్లు అర్జున్ పేర్కొనడం హాస్యపదమన్నారు. రేవతి కుటుంబం పై కనీస సానుభూతి కూడా అయన చూపించ లేదను ఆవేదన వ్యక్తం చేసారు. వెంటనే ఆ కుటుంబనికి తక్షణమే కోటి రూపాయలు చెల్లిచాలని అని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్, నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్, మాజీ ఎంపీటీసీ బోరిగాం మహేష్, కాంగ్రెస్ నాయకులు మామిడి రాజశేఖర్ రెడ్డి,ఇప్పపల్లి గణేష్, బైండ్ల శ్రీకాంత్, తోగిటి నాగరాజు, ఎట్టెం మల్లేష్, సమీర్ సర్కార్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## F. T. C. L ఆధ్వర్యంలో ఈరోజు అల్లిపూర్ గ్రామ రైతులకు ఘన సన్మానం



*రాయికల్, డిసెంబర్ 23, ప్రజా జ్యోతి:*

అల్లీపూర్ F.P.C.L. ఆధ్వర్యంలో ఈరోజు రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పంట మార్పిడి గురించి,సస్యారక్షణపద్ధతుల గురించి aeo సుమలత గారు వివరించారు. F. P. C. L చైర్మన్ అత్తినేని శంకర్ మాట్లాడుతూ దేశానికి రైతు ప్రాముఖ్యత ఎంతో ఉందని భూమి స్వచ్ఛతను కాపాడుతూ ఆరోగ్యకరమైన పంటలను సమాజానికి అందించాల్సిన బాధ్యత రైతుపై ఉన్నదని, రైతులు సంగటితంగాఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమౌతుందని అది F. P. C. L తో మాత్రమే సులభం అవుతుంది. అనేక రకాల గ్రాంట్లు F. P. O కు ఉంటాయి కావున అల్లీపూర్ మరియు చుట్టుపక్కల గ్రామాల రైతులు F. P. C. L లో సభ్యత్వం తీసుకొవాలని సూచించారు.మన ఆదాయం పెంపుతో పాటు సంస్థ అభివృద్ధి సాధ్యమాఔతుందని వివరించారు. ఆధునిక పద్దతులు, సేంద్రియ వ్యవసాయం గురించి మెక్కొండ రాంరెడ్డి, తంగేళ్ల రమేష్‌లు వివరించారు. మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రం మంచిగా నిర్వహించారని కొనియాడారు. ఇట్టి కార్యక్రమం లో అధిక దిగుబడి సాధించిన రైతులను, ceo రాకేష్ ను, aeo ను సన్మానించారు. ఇట్టి కార్యక్రమం లో పాక్స్ చైర్మన్ రాజలింగం, కోర్డినేటర్ అనిల్ గారు, డైరెక్టర్లు ఎంబరి వెంకటేష్, రత్నాకర్ రావు, తిరుమల శంకర్,అత్తినేని రాజన్న,ఒరగంటి రాజలింగం రాజారెడ్డి, దేవేందర్ రావు, మరియు కట్ట రాజేష్, ఒరగంటి రాజు మరియు రైతులు పాల్గొన్నారు.